విశాలాంధ్ర అనకాపల్లి

మంగళవారం 14, అక్టోబర్ 2025

పేజి నెం. 6



భూ హక్కుదారుడికి సాగు పట్టా ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి రామునాయుడు డిమాండ్

విశాలాంధ్ర-కోటవురట్ల: 15 సంవత్సరాల నుండి బంజరు భూమిలో జీడి మామిడి తోట సాగు చేసుకుంటూ ఫల సాయం అనుభవిస్తున్న సాగుదారుడికి తక్షణమే హక్కు పట్టా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామినాయుడు డిమాండ్ చేశారు. సోమవారం అన్నవరం గ్రామస్తులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం గ్రామానికి చెందిన పైలా నాగేశ్వరరావు గత 15 సంవత్సరముల నుండి బంజర్ భూములో జీడి మామిడి తోట సాగు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే స్థానిక విఆర్వో, సచివాలయం సర్వేయర్ కలిసి ఆ భూమిని మరో వ్యక్తి పేరున సర్వే చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. సదరు భూమి లో 15 సంవత్సరాల నుండి సాగులో ఉన్న వ్యక్తికి కాకుండా మరో వ్యక్తి కి సాగు పట్టా ఎలా ఇస్తారని తహసిల్దార్ నీ ప్రశ్నించారు. తక్షణమే సాగులో ఉన్న పైల నాగేశ్వరరావుకి అక్కుపత్రం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక విఆర్వో సచివాలయం సర్వేయర్ ప్రమేయం లేకుండా మండల సర్వేయర్ తో పైలా నాగేశ్వరరావు స్వాధీనంలో ఉన్న భూమికి సర్వే చేయించి హక్కు పత్రం మంజూరు చేయాలన్నారు. నాగేశ్వరరావుకి అన్యాయం చేస్తే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ తిరుమల బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తిరుమల బాబు మాట్లాడుతూ పైలా నాగేశ్వరరావు ఆధీనంలో ఉన్న బంజర భూమికి సర్వే చేయించి అక్కు దారులను గుర్తించి పట్టా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, మండల సిపిఐ కార్యదర్శి సింగంపల్లి నాగేశ్వరరావు, అన్నవరం గ్రామానికి చెందిన పేదలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-కే.కోటపాడు : ఈ మండలం సూరెడ్డిపాలెంలో తెగులు సోకిన వరి పంటను సోమవారం అనకాపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు . గ్రామానికి చెందిన ఈర్లే దేముడు కు చెందిన 40 సెంట్లు భూమిలో పెన్నసోనా అనే కొత్త వరిరకం వేయడం జరిగింది . చుట్టుపక్కల అన్ని పంట పొలాలు బాగున్నా ఈ పెన్నా సోనా అనే రకం పూర్తిగా తెగులు సోకి పాడైంది. ఈ విషయమై వివిధ దినపత్రికల్లో రావటంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ భవాని డాక్టర్ చంద్రశేఖర్ స్థానిక వ్యవసాయ అధికారి సోమశేఖర్ సూరెడ్డిపాలెం వంట పొలాలను పరిశీలించారు. ముఖ్యంగా ఈ పెన్నా సోనా వరి రకం ఈ ప్రాంతానికి అనువు కాదని , భవిష్యత్తులో ఈ వరి రకం ఈ ప్రాంతంలో వేయొద్దని సూచించారు. నాట్లు సమయంలో దమ్ము ఎక్కువగా చేయడం వచ్చిన నీరు బయటకు వెళ్లే మార్గం లేక పోషకాలు వరి పంటకు అందటం లేదని అన్నారు. పంటకు ఎక్కువగా సుడిదోమ పట్టిందన్నారు. సుడిదోమ

నివారణకు ట్రైఫ్లూమిజోపైరిం అనే మందును స్ప్రే చేయాలి అన్నారు. దీనివలన చుట్టుపక్కల పంటలకు సుడిదోమ సోకకుండా ఉంటుందన్నారు. వాతావరణ మార్పుల వలన కూడా దోమపోటు అధికంగా ఉంటుందని ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు వర్తకులు స్వంతంగా ఇచ్చే పురుగుమందులు వాడకుండా వ్యవసాయాధికారుల సూచనలు మేరకు మందులు స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఏఏ జనార్ధన్ రైతులు నాయనప్ప జామి సూర్యనారాయణ సూరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలి

కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై నిర్ణీత గడువు లోగా చర్యలు తీసుకోవాలని, పెండింగు అర్జీలను వెంటనే వరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఎస్డీసీ రమామణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అదికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్జీలకు పరిష్కారం చూవడమే కాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ.వి.ఆర్.ఎస్. లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు.

బ్లాస్టింగ్ కారణంగా వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: పోలవరం కాలువ తవ్వకాల్లో భాగంగా పాయకరావుపేట ప్రాంతంలో చేస్తున్న బ్లాస్టింగ్ ల వల్ల తాండవ కర్మాగారం కు చెందిన కార్మికుడు కర్రి శ్రీను గాయాల పాలయ్యాడు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో ఓపెన్ బ్లాస్టింగ్ లు చేస్తున్నారు. సోమవారం బ్లాస్టింగ్ లు చేపట్టగా రాయి ఎగసిపడి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న కర్రి శ్రీను పై పడింది. ఇంటి పైభాగం రేకుల మీద పడడంతో రేకు పగిలి ఇంట్లో ఉన్న కర్రి శ్రీను తలపై రాయి పడింది. దీంతో తలకు గాయమై రక్తస్రావం అవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాలి. భయాందోళనకు గురిచేస్తున్న బ్లాస్టింగులు నిలిపివేయాలని సమీప ప్రాంత ప్రజలు చాలాకాలం నుంచి అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. తాండవ చక్కెర కర్మాగారం క్వార్టర్స్ లో ఉంటున్న కార్మికులు పోలవరం కాలువ బ్లాస్టింగ్ లతో తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ప్రతిరోజు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఏ రాయి పడుతుందోనని భయాందోళన మధ్య జీవనం సాగిస్తున్నారు. బ్లాస్టింగ్ లపై ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని సమీప ప్రాంత ప్రజలు కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు తాండవ చక్కెర కర్మాగారం చేరుకుని విచారణ చేపట్టారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించాలి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అమృతపురం పంచాయతీ అమృతపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 303/2 లో 56.50 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో కొంతమంది అక్రమంగా భూకబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు కోరారు.వివరాలు ఇలా ఉన్నాయి అమృతపురం సర్వే నెంబర్ 303/2లో ప్రభుత్వ కొండ పోరంబోకు భూమి 56. 50 ఎకరాలు ఉండగా అందులో బీసీ కాలనీకి 14ఎకరాలు ఎకరాల ప్రభుత్వం కేటాయించింది. 20 ఎకరాలు క్వారీకి లీజు అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే గత ప్రభుత్వంలో వైసిపి ప్రజా ప్రతినిధులు క్వారీ లీజును అనుమతిని రద్దుచేసి వారు వారు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహించి భూ అక్రమాలు చేశారు. దీనిపై గ్రామస్తులు 2020లో హైకోర్టులో పిటిషన్ వేశారు.అయినప్పటికీ గ్రామానికి చెందిన కొందరు కోర్టు నిబంధనలు ఉల్లంఘించి ఆ కొండ పోరంబోకు భూములో సుమారు 40 సెంట్లు భూమి ఆక్రమించి చదును చేసి అక్రమంగా నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులు దర్యాప్తు చేసి అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. ఈ విషయంపై స్థానిక తాసిల్దార్ బి. చిన్నికృష్ణ ను వివరణ కోరగా తాము ఈ ప్రభుత్వ భూమిని మంగళవారం స్థల పరిశీలన చేసి రికార్డులు ప్రకారంగా దర్యాప్తు చేసి ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు ఉన్నట్లయితే తొలగిస్తామని స్పష్టం చేశారు.

సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు సన్మానం

విశాలాంధ్ర-యస్.రాయవరం : కొరుప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార వరపతి సంఘం పిఎసిఎస్ లో సకాలంలోని వ్యవసాయ రుణాలు చెల్లించిన రైతులకు ఘనంగా సత్కరించారు. సొసైటీ అధ్యక్షుడు గుర్రం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ బ్యాంకు పరిధిలో రైతులను గుర్తించి సమావేశం కు ఆహ్వానించడం జరిగింది. అనంతరము వక్తలు మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధికి రైతులు సహకారం అవసరము ఉంటుందని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల బ్యాంకు మరింత అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి అల్లుడు నరసింహమూర్తి ,బ్యాంక్ కార్యదర్శి వై. ప్రసాదు ,టిడిపి సీనియర్ నాయకులు ప్రతిపాటి సత్యనారాయణ, పుట్టా సుధాకర్, వంగలపూడి గోవిందు, కోన అప్పలరాజు ,దుబాసి రాజా, కోరా రామారావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ సైడ్ కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు

విశాలంధ్ర-చోడవరం : చోడవరం కొత్తూరు పెట్రోల్ బంక్ నుండి జంక్షన్ వరకు సైడ్ కాలవలను ఎమ్మెల్యే ఆదేశాలతో పంచాయతీ తవ్విస్తున్నారు. సైడ్ కాలువలను ఎమ్మెల్యే రాజు సోమవారం పరిశీలించారు. కాలువలు పై మెస్ కలిగిన సిమెంట్ పలకలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా జంక్షన్లో గల దుకాణదారులకు తెలియజేశారు. చోడవరం మేజర్ పంచాయతీలో సైడ్ కాలువలు ఏర్పాటుచేసిన తర్వాత వాటిపై ఎటువంటి దుకాణాలు ఆక్రమణలు చేయకూడదని పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట శివాలయం చైర్మన్ గూనూరు సురేష్ తదితరులున్నారు.

జెడ్పీ హైస్కూల్ కు షామియానాల వితరణ

విశాలాంధ్ర-పరవాద: మండలంలోని వాడ చీపురుపల్లి జడ్పీ హైస్కూల్ కు నాయుడుపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉక్కు ఉద్యోగి కూంద్రపు నరసింహమూర్తి షామియానాలను వితరణ చేసారు. తన తండ్రి కూంద్రపు అప్పలనాయుడు మాస్టారు జ్ఞాపకార్థం సమకూర్చిన రెండు షామియానాలను సోమవారం పలువురు నాయకులు, పాలకుల చేతుల మీదగా హై స్కూల్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, సర్పంచ్ శివలంక లక్ష్మి, నాయకులు కూంద్రపు సీతారామయ్య, కూంద్రపు శ్రీరామ్మూర్తి, లెక్కల నరసింహారావు, హై స్కూల్ హెచ్ఎం నొట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

15 మంది కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరిక

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలంలోని పాఠశాలల్లో బోధన విభాగానికి బలవర్ధకంగా కొత్త ఉపాధ్యాయులు చేరారు. తాజా 2025 డీఎస్సీ నియామకాలలో భాగంగా విద్యాశాఖ రోలుగుంట మండలానికి మొత్తం 20 మంది ఉపాధ్యాయులను కేటాయించింది. వారిలో 15 మంది సోమవారం విధుల్లో చేరారని మండల విద్యాధికారులు (ఎంఈఓలు) జాన్ ప్రసాద్, జగ్గారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో విధులు ప్రారంభించారని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మ కత, విలువల పట్ల అవగాహన పెంచేలా ఆధునిక బోధన పద్ధతులను అనుసరించాలని సూచించారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత సమస్య కొంతవరకు తీరిందని అధికారులు తెలిపారు.

సహకార సంఘ డైరెక్టర్ ను అభినందించిన జనసేన ఇంచార్జ్ రాజు...

విశాలాంధ్ర- బుచ్చయ్యపేట: మండలంలోని పొట్టిదొర పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా జనసేన పార్టీ నుండి నియమితులయిన మండపాక బాబురావు కి చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రావి కమతం మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, పార్టీ నాయకులు లొట్ల శివ, చింతల కిషోర్, కలం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై వైసీపీ పోరు...

చోడవరం సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం

విశాలాంధ్ర - చోడవరం: కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న కల్తీ మద్యం అరికట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి గుడి వాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో వైసిపి అధిష్టానం ఆదేశాలు మేరకు సోమవారం చోడవరం సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద స్థానిక వైసీపీ శ్రేణులు శాంతియుత నిరసనలు చేపట్టారు. అనంతరం సర్కిల్ ఎక్సైజ్ సీ.ఐ కె. పాపు నాయుడుకు కల్తీ మద్యం నిరోధించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మాజీ సి.ఎం. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కల్తీ మద్యపానంపై పోరుకు పిలుపునివ్వగా రాష్ట్రంలో గల అన్ని ఎక్సైజ్ కార్యాలయాలు శాంతియుత ధర్నాలు చేపట్టామ న్నారు. అపసవ్య మద్యం విధానాలు, కల్తీ మద్యం తో కోట్లు గడిస్తున్న కూటమి నాయకులను తక్షణమే భర్త రఫ్ చేయాలని కోరారు కల్తీమద్యంతో సామాన్యులతో సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ సారధ్యంలో చోడవరం మండల, పట్టణ నాయకులు కల్తీ మద్యానికి వ్యతి రేకంగా ర్యాలీ చేపట్టారు. అధికార కూటమి ప్రభుత్వం చేసిన అక్రమ మద్య నిలువలు, బెల్ట్ షాపులు, కల్తీ మద్యంపై ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ నూతన కార్యాలయం స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్

కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వేంపలి ఆనంద్, ఎంపీపీ గాడి కాసమ్మ, బగ్గ శ్యామల, దంతులూరి దిలీప్ కుమార్, బొడ్డు శ్రీరామ మూర్తి, ఓరుగంటి నెహ్రూ బాబు, పుల్లేటి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైసిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై వైసిపి నిరసన..

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్: నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమగా మార్చిన టీడీపీ నాయకులు, కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే పెట్ల. ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైసీపీ నాయకులతో నిరసన చేపట్టారు. కల్తీమద్యాన్ని తయారుచేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని కూటమి ప్రభుత్వంపై మండి పడ్డారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది అమాయకులు చనిపోయారని, దీనిని సాధారణ విషయంగా చూడకూడదని పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే నిరసనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు మరియు బెల్ట్ షాపులలో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి దీని వెనుక ఉన్న సూత్రధారులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ జరపాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి , వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, రుత్తల సర్వేశ్వరరావు, వైఎస్ఆర్ యువజన అధ్యక్షులు తామరాన శీను, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం అమ్మకాలపై సిబిఐ విచారణ చేపట్టాలి : కంబాల జోగులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలపై సిబిఐ విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలపై రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి పై జంక్షన్ నుండి ర్యాలీగా బయలుదేరి పాయకరావుపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాసు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కంబాల జోగులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీని ఒక కుటీర

పరిశ్రమలా మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్షాప్లు, పర్మిట్రూమ్లు, బార్లు, బెల్టుషాప్ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయ వరం, కోటవురట్ల వైసిపి మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, శీరం నరసింహ మూర్తి, మధువర్మ, కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, ధనిశెట్టి బాబూరావు, జగతా శ్రీను, చోడిపిల్లి శ్రీనివాస్, పైల రమేష్, ఇసరపు తాతారావు, పట్టణ అధ్యక్షులు ధనశెట్టి సత్య మహేష్, దేవవరపు రాజేష్ ఖన్నా, దేవవరపు వెంకటేశ్వరరావు, సూరకాసుల గోవింద్, కొంతం నరేష్, కోడా కోటేశ్వరరావు పన్నీరు పాపారావు, మేడిశెట్టి రామ గోవిందు, పాలపర్తి సతీష్, ఎజ్జల సత్యనారాయణ, గుజ్జు గోవిందరెడ్డి, బొడ్డు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలోని సైతారు పేట గ్రామంలో పారిశుధ్య పనులను ఎంపీడీవో పి. మీనా కుమారి పరిశీలించారు. సోమవారం ఉదయం గ్రామంలోని పర్యటించి ప్రజలకు పారిశుధ్య పనులు తడి పొడి చెత్త సేకరణపై వివరించారు అనంతరము స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు విషయాలను చర్చించారు.

తడి పొడి చెత్త సేకరణపై అవగాహన

పెద ఉప్పలం గ్రామంలో తడి పొడి చెత్త సేకరణపై ప్రజలకు డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ అవగాహన కల్పించారు. ప్రతిరోజు చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తీసుకుని వెళ్లడం జరుగుతుందని పారిశుద్ధ్య సేవకులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరము గ్రామంలోని ర్యాలీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె వెంకటరమణ, వంచాయతీ కార్యదర్శి నాగరాజు ,టిడిపి సీనియర్ నాయకులు చల్లపల్లి దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు

మండలవిద్యాశాఖాధికారి నరేష్

విశాలాంధ్ర-నక్కపల్లి: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు ఉంటుందని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే నరేష్ అన్నారు. సోమవారం నూతనంగా డిఎస్సి లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో చేరారు. దీనిలో భాగంగా నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఏడుగురు బాలికోన్నత పాఠశాలలో ముగ్గురు పెద్దబోదుగల్లం హైస్కూల్లో ఒకరు, జానకయ్య పేటలో ముగ్గురు, వేంపాడు హైస్కూల్లో ఏడుగురు, చిన్నదొడ్డిగల్లు హైస్కూల్లో ఆరుగురు, రాజయ్యపేట లో ఇద్దరు, గొడిచర్ల హైస్కూల్లో ఏడుగురు, ఉద్దండ పురం లో ఇద్దరు, డి.ఎల్ పురం లో ఆరుగురు, రమణయ్యపేటలో ఇద్దరు, చొప్పున నూతన ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి కే నరేష్ తెలిపారు .వీరిని ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,శ్రీలక్ష్మి, ఎస్.జయశ్రీ ,వరలక్ష్మి, నాగన్న దొర సంధ్యారాణి, లక్ష్మి, బషీర్ ఖాన్, చినతల్లి తదితరులు వీరిని జాయిన్ చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతీపాఠశాలలో మొక్కలు నాటారు.

విద్యతోనే సమాజాభివృద్ధి . సిడిపిఓ రమణ

విశాలాంధ్ర -నర్సీపట్నం రూరల్ : విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జీ. ఇవి రమణ పేర్కొన్నారు. మండలం పరిధిలోని వేములపూడి గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, బాలికల రక్షణను మన అందరి బాధ్యతగా భావించాలన్నారు. విద్యార్థినులు ఉన్నత చదువుల్లో పోటీపడా లని పిలుపునిచ్చారు.బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు , బాలికల సంరక్షణ హక్కులు తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అప్పలనసమ్మ ,రామలక్ష్మి అంగన్వాడి టీచర్లు జ్యోతి , రేవతి, దేవుడమ్మ , సరోజిని తదితరులు పాల్గొన్నారు.

275 కిలోల గంజాయి స్వాధీనం

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు అరెస్ట్

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర-చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో రూ.13,75వేలు విలువైన 275 కిలోల గంజాయిను చోడవరం పోలీసులు పట్టుకున్నట్లు ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం మీడియాకు తెలియజేశారు. అనంతరం అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రావణి, ఎస్పీ తుహిన్ సిన్హా లు మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి: గంజాయితో పట్టుబడిన వారిలో ఏ.ఎస్.ఆర్ జిల్లా ముంచింగి పుట్టు మండలం, తర్లగూడ గ్రామానికి చెందిన (ఏ1) వంతల దేవదాస్ ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయి సమకూర్చాడన్నారు. రాజస్థాన్ జోధ్పూర్ కు చెందిన (ఏ 2) చంద్రభాన్ బిష్ణోయ్ గంజాయి అక్రమ రవాణా కు ప్రణాళిక సిద్ధం చేశాడని తెలిపారు. ఈ క్రమంలో వారు బిసోయి మోహన్ బాబు(ఏ4)., బిస్సాయి విజయ్ కుమార్ (ఏ5), వంతల వెంకటరావు (ఏ6) లను పైలట్లుగా ఉపయోగించుకున్నారని తెలుయజేశారు. వంతల దేవదాస్ (ఏ 1) 275 కిలోల గంజాయిని టాటా టాటా కర్వ్ (రి.నెం. ఎ పి 40 ఎఫ్.జి 5612) వాహనంలో 8 బాగ్ లలో ప్యాక్ చేసి, ముంచంగిపుట్టు - పాడేరు - 12వ మైలు రాయి - కోణం మార్గం ద్వారా చోడవరం వైపు తరలిస్తుండగా, ఈ నెల 12 సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో చోడవరం పోలీసులు పట్టుకున్నారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో చోడవరం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 241/2025 యు/ఎస్ 20(బి) (II)(సి) సెక్షన్25 ఆర్/ డబ్ల్యూ/ల 8(సి) ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ కింద కేసు నమోదు చేసి, సోమవారం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్కు పంపించామని తెలిపారు. ఈ ఆపరేషన్ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి శ్రావణి ఆధ్వర్యంలో, చోడవరం సీఐ పీ.అప్పలరాజు, ఎస్ఐలు బి.నాగ కార్తీక్, బి.జోగారావు మరియు పోలీస్ సిబ్బంది, ఆధునిక సాంకేతిక సహకారంతో విజయవంతంగా నిర్వహించారని అన్నారు. అనంతరం ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "గంజాయి మరియు ఇతర డ్రగ్స్ కు సంబంధించిన నేరాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని తెలియజేశారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సరఫరా లేదా వాడకానికి సంబంధించిన ఏ సమాచారం తెలిసినా ప్రజలు పోలీసులకు తెలియజేయాలన్నారు. నిందితుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు తెలుపురంగు ప్లాస్టిక్ గొనె మూటల్లో ప్యాక్ చేసిన 275 కిలోల గంజాయి, టాటా కర్వ్ కార్ (రి.నెం. ఏపి 40 ఎఫ్ జి 5612), పల్సర్ బైక్ (రి.నెం. ఏపీ 31 డి సి 0858) (ఏ5), పల్సర్ బైక్ ఏపీ 31 డిసి 3111), సాంసంగ్ ఆండ్రాయిడ్ ఫోల్డింగ్ మొబైల్ ఎ4, వివో లైట్ బ్లూ ఆండ్రాయిడ్ మొబైల్ (ఎ4), రియల్మీ డార్క్ గ్రే ఆండ్రాయిడ్ మొబైల్ (ఏ5), వివో డార్క్ మెటాలిక్ గ్రీన్ ఆండ్రాయిడ్ మొబైల్ (ఏ5)రియల్ మీ లైట్ పర్పుల్ మొబైల్ (ఎ6) సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా, డీఎస్పీ శ్రావణి, చోడవరం సీఐ పీ.అప్పలరాజు, ఎస్ఐలు నాగ కార్తీక్, జోగారావు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.